తెలుగు దినపత్రిక

సూర్య

బుధవారం 29 నవంబర్ 2023 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# వీరంతా ఎవరు.. ఇలా ఎందుకు తన్నులు తింటున్నారు..?

- ప్రజల డేటా సేకరించే అర్హత వీరికి ఉందా..!!
- మాజీ మంత్రి నారాయణ సైన్యంపై వరస దాడులు

క్రైమ్, నెల్లూరు మేజర్ న్యూస్ : నెల్లూరు నగరం ఓ ప్రైవేట్ సైన్యం ఇంటింటికి తిరుగుతోంది.. స్థానిక ప్రజల నుండి ఓటర్ వివరాలను సేకరిస్తోంది. వీరికి డేటా సేకరించే అర్హత ఉందా.. వ్యక్తిగత వివరాలను అడిగే హక్కు ఉందా.. దీనివల్ల ఎవరికి లాభం.. ఎవరికి నష్టం.. ఇలా ఎవరు చేయిస్తున్నారు.. దీని వెనక ఉన్న రహస్యం ఏంటి., ఇటీవల నెల్లూరు సిటీలో తిరుగుతున్న కొందరు ప్రైవేటు వ్యక్తులను చితకబాదిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా మరో ఘటన లో ఓ ప్రైవేట్ ఉపాధ్యాయుడు తీవ్రంగా తన్నులు తిన్నాడు. అనంతరం అతనిని పోలీసులకు అప్పగించారు.





**- మాజీ మంత్రి నారాయణ సైన్యంపై వరుస దాడులు..!**

మాజీ మంత్రి పొంగూరు నారాయణ దొంగ ఓట్లను గుర్తించేందుకు తన సైన్యాన్ని రంగంలోకి దింపారు. వీరంతా నారాయణ కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది.. ప్రజల డేటా సేకరణతో పాటు, దొంగ ఓట్లను గుర్తించేందుకు ఇంటింటికి తిరుగుతున్నారు.. కొందరు సహకరిస్తున్నారు... మరి కొందరు వారిని అనుమానిస్తున్నారు.. మా వ్యక్తిగత డేటా మీకెందుకు అంటూ ప్రశ్నిస్తున్నారు.. అవసరమైతే నిలదీస్తున్నారు. ఇంకొంచెం తేడా వస్తే .. వారిపై దాడులకు దిగుతున్నారు.

**- దాడులపై టిడిపి ఆగ్రహం**

మాజీ మంత్రి నారాయణ ఏర్పాటు చేసిన సిబ్బందిపై స్థానిక ప్రజలు దాడులకు దిగడంతో టిడిపి నాయకులు అధికార పార్టీపై మండిపడుతున్నారు. ఇదంతా వైకాపా చేస్తుందని ఆరోపిస్తున్నారు.. మేము అధికారంలోకి వస్తే మీ అంతు తేలుస్తామంటూ హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి ఎలాంటి ఐడెంటి కార్డు లేకుండా డేటాను సేకరించే హక్కు ఎవరికి లేదని, ఇది ఇలాగే కొనసాగితే చూస్తూ ఊరుకోమని వైకాపా శ్రేణులు హెచ్చరిస్తున్నారు.

## విద్యుత్ రంగంలో సంస్కరణలకు నాంది పలికిన ముఖ్యమంత్రి

- మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి - గొలగమూడిలో విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభం

**వెంకటాచలం, నెల్లూరు ( మేజర్ న్యూస్) :** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలతో విద్యుత్ రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలం గొలగమూడి సమీపంలోని రూ. 48.07 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. గొలగమూడి విద్యుత్ ఉపకేంద్రం నుంచి ప్రారంభోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ,



జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ట్రాన్స్ కో, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.4020కోట్లతో నిర్మాణాలకు పూర్తి చేసుకున్న 12 నూతన సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, రూ.2478 కోట్లతో

మిగతా 2వ లో...

## ఆత్మకూరు మాగాణి రైతులను నిరాశపరిచిన వర్షం

- సోమశిలజలాశయంకు నీరుగారిన నీటి ఆశలు



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో వర్షాభావంతో రైతులు విలవిలలాడుతూ ఎటుచూసినా సాగుకునోచుకోని పొలాలు దర్శనమిస్తున్న తరుణంలో ఇటీవల అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు అని హెచ్చరికలు రాగా నాలుగురోజు ఓ మోస్తరు వర్షం మాత్రమే కురవడంతో మాగాని రైతులు నిరాశకు

మిగతా 2వ లో...

# విద్యుత్ రంగంలో సంస్కరణలకు నాంది పలికిన ముఖ్యమంత్రి

16 కొత్త సబ్ స్టేషన్ల ఏర్పాటుకు శంకుస్థాపనలు మొత్తం సుమారు 6,500 కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం విద్యుత్ రంగంలో ఒక మైలురాయిగా మంత్రి పేర్కొన్నారు. రైతులకు 9 గంటలు పగటిపూట విద్యుత్ అందించాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి సబ్ స్టేషన్ల నిర్మాణం, ట్రాన్స్మిషన్ల విస్తరణ చేపట్టినట్లు చెప్పారు.
గొలగమూడి, నెల్లూరు రూరల్, సిటీ పరిసర ప్రాంతాల్లోని సుమారు లక్ష మందికి సమర్థవంతంగా విద్యుత్ అందించేందుకు గొలగమూడి వద్ద 132/33 కెవి విద్యుత్ సబ్స్టేషన్, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాల ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు కొరుటూరు వద్ద 132/33 సబ్స్టేషన్ నూతనంగా నిర్మించినట్లు చెప్పారు.
ఈ సబ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల భవిష్యత్తులో వ్యవసాయ, పరిశ్రమలు, గృహ అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించవచ్చన్నారు. ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా రైతులకు కొత్త విద్యుత్ కనెక్షన్లు, ఆక్వా రైతులకు రూ. 1.50 పైసలకే సబ్సిడీపై విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. నాన్ ఆక్వా జోన్లలోని రైతులను కూడా ఆక్వా జోన్ గా మార్చి, వారు ఇప్పటివరకు చెల్లించిన విద్యుత్ చార్జీలను సర్దుబాటు చేసి ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి అండగా నిలిచారన్నారు. దివంగత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అనేక విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటయ్యాయని, అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యుత్ రంగంలో సరికొత్త సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. జిల్లాలో సెంబ్ కార్ప్, ఏపీ జెన్కో మూడో యూనిట్, థర్మల్ విద్యుత్ కేంద్రాలను నెలకొల్పిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. ఒకపక్క విద్యుత్ ను ఉత్పత్తి చేస్తూ, మరోపక్క విద్యుత్ కొరత లేకుండా సబ్ స్టేషన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో వ్యవసాయానికి, పరిశ్రమలకు, గృహ అవసరాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

**గొలగమూడి సబ్ స్టేషన్ ఏర్పాటుతో సుమారు లక్ష మందికి ప్రయోజనం : జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ**

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మనుబోలు 400 కె.వి సబ్ స్టేషన్ నుండి గొలగమూడి 132/33 కేవీ సబ్ స్టేషన్ వరకు విద్యుత్ సరఫరా లైను అనుసంధానించడం వల్ల సుమారు లక్ష మందికి ప్రయోజనం కలుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కృషి వల్లనే ఇది సాధ్యమైందని ఆమె అన్నారు.
రైతులు, ప్రజలు, పరిశ్రమల అవసరాలకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా విద్యుత్ రంగంలో విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు వంటి విప్లమాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఈ నూతన సబ్ స్టేషన్లు ఎంతో ఉపయోగపడతాయని ఆమె ఈ సందర్భంగా చెప్పారు.తొలుత విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో, ఎస్పీడీసీఎల్ ఎస్ఈలు కె శ్రీనివాస్, విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చిన్నప్ప శేఖర్, రవికుమార్, జయకృష్ణారెడ్డి, ఎఇ మహేంద్ర రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బాలాజీ బయోటెక్ ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలి

**వాకాడు మేజర్ న్యూస్**వాకాడుమండలంలోని జమీన్ కొత్తపాలెం పంచాయతీలోని ప్రజలు మంగళవారం నాడు వాకాడు తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు బాలాజీ బయోమెట్రిక్ కంపెనీ తూపిలి పాలెం వారు గత 30 సంవత్సరాల నుండి సుమారు 200 ఎకరాలు వివిధ రకాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఎలాంటి అనుమతులు లేకుండా అనుభవిస్తున్నారు ఇటీవల ఆ కంపెనీ వారు ఆ భూములను వారి పేరు మీద మార్చుకునే ప్రయత్నం జరుగుతుందని తెలిసిందని ఆ ప్రజలు ఆరోపించారు ఆ చుట్టుపక్కల కంపెనీవారు రొయ్యల సాగు ఉప్పునీటితో చేయడం వల్ల పక్కనే ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ పేద రైతుల భూములోకి ఉప్పు సౌండ్ రావడం వలన పొలాలు పండక నష్టపోతున్నారని వారికి కంపెనీ ద్వారా నష్టపరిహారం చెల్లించాలని ఆ రైతులు కోరారు అదేవిధంగా ఆ భూములను పేదలైన తుపిలిపాలెం జమీన్ కొత్తపాలెం వారు అందనమాల పేద రైతులకు



పంపిణీ చేయాలని కోరుతున్నారు బయోమెట్రిక్ వారు ఆక్రమించిన భూమి సర్వే 46 50నంబర్లు 56 58 60 ఇంకా సర్వే నెంబర్లలో 200 ఎకరాలు బాలాజీ బయోమెట్రిక్ కంపెనీ దగ్గర ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకుని పేద రైతులకు ఆ భూమిని పంపిణీ చేయాలని ఆ పంచాయతీలోని నాలుగు గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు

## ఎంపిపి చేతుల మీదుగా అసైన్మెంట్ పట్టాలు పంపిణి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన 6 మంది రైతులకు అసైన్మెంట్ పట్టాలను మండల పరిషత్ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి చేతుల రైతులకు అందచేశారు.సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాలు మేరకు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీ సత్యసాయి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అందించారు.ఈ సందర్భంగా ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ....ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూన్నారని వారు తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వం లేని విధంగా రైతులకు రైతు భరోసా కింద 13500 రూపాయలు అందించడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామయ్య, వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, నాయకులు అట్ల కృష్ణయ్య, ఎల్లు మోహన్, రైతులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రోగుల పట్ల వివక్షత తగదు




**దక్కిలి మేజర్ న్యూస్....** ఎయిడ్స్, లెప్రసీ మరియు క్షయ వ్యాధులపై అవగాహన కార్యక్రమం దక్కిలి సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సూపర్వైజర్ వి. స్వరూప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రజలు చిన్న చూపు చూడకూడదని వారిపట్ల దయ, ప్రేమ,ఆదరణ ప్రతి ఒక్కరు చూపాలని, అదేవిధంగా తగు జాగ్రత్తలతో ఈ వ్యాధులు భారీ పడకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని మండల కోఆర్డినేటర్ యలకచర్ల శ్రీనివాసులు మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, డేటా ఆపరేటర్ మునిరత్నం నాయుడు, నాగభూషణం రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మాగాణి రైతులను నిరాశపరిచిన వర్షం

లోనయ్యారు. పైతట్టు ప్రాంతాల్లో కూడా ఆశించిన మేరకు వర్షం కురవనందున సోమశిల జలాశయానికి కూడా నీరు ఏమాత్రం రాలేదు. కాగా ఈనాలుగురోజులు కురిసన ఓమోస్తరు వర్షం మెట్టప్రాంత రైతులు, ప్రధానంగా పొగాకు రైతుల్లో మాత్రం హర్షం వ్యక్తమవుతోంది. ఇక మాగాణి రైతుల పరిస్థితి చూస్తుంటే వరినార్లు పోసుకోవాలన్నా నీరులేవు. ఆత్మకూరు నియోజకవర్గంలోనే సోమశిల జలాశయం ఉండగా అతితక్కువగా నీరు నిల్వ ఉండగా అందులో నీరు స్వల్పంగానే ఉన్నాయి. సోమశిల జలాశయంకు ఇరువైపులా ఉన్న ఉత్తర,దక్షిణ కాలువలద్వారా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎక్కువశాతం చెరువులకు జలాశయంనీరు రావాల్సి ఉంది. ఇక వర్షాధారపు చెరువులు చుక్కనీరు లేకుండా దర్శనమిస్తున్నాయి. రెండు, మూడేళ్ళ క్రితం వర్షాలు అధికంగా కురవడం, పైతట్టు ప్రాంతాల్లో వర్షం అధికంగా కురుస్తూ వరదనీరు అధికంగా సోమశిల జలాశయానికి రావడం, నీరు అధికమై లక్షలాది క్యూసెక్కుల నీటిని సముద్రానికి పెన్నానదిద్వారా విడుదల చేయడం, పెన్నానదీపరీవాహక ప్రాంతాలు జలమయం కావడం, పంటలు నీటమునిగి రైతులు నష్టపోవడం జరిగింది. గత ఏడాది ఓమోస్తరు వర్షం కురవడం, పైతట్టు ప్రాంతాలనుండి వరదనీరు జలాశయానికి ఓమోస్తరుగా రావడంతో ఒక పంటను రైతులు పండించుకున్నారు. ఈదపా పరిస్థితి ఇప్పటివరకు చూస్తుంటే వర్షం పూర్తిగా ఎండగట్టింది. నాలుగురోజులుగా స్వల్పంగా వర్షం కురిసినా చెరువులకు నీరుచేరే పరిస్థితి లేదు. సోమశిల జలాశయం నుండి నీటిని విడుదల చేయాల్సిన చెరువులు ఎదురు చూస్తున్నాయి. సోమశిల జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 78టిఎంసిలుగా కాగా గత ఏడాది నవంబరునెలలో 68.49టిఎంసిల నీరు నిల్వ ఉండగా అప్పట్లో 9400క్యూసెక్కుల వంతున నీరు పైతట్టుప్రాంతాలనుండి వచ్చి చేరుతుండేది. 4200క్యూసెక్కులనీరు విడుదలవుతుండేది. ఈనవంబరులో కేవలం 29.92టిఎంసిలనీరు మాత్రమే నిల్వ ఉండగా పైతట్టు ప్రాంతాలనుండి కేవలం 526క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా లీకేజిలుగా 300క్యూసెక్కుల నీరు విడుదల కాసాగగా ఈనాలుగు రోజుల వర్షం అనంతరం కూడా మంగళవారం చూస్తే జలాశయంకు కేవలం 531క్యూసెక్టుల నీరు మాత్రం వచ్చి చేరుతుండగా జలాశయంలో 29.40 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉన్నాయి. భారీ వర్షాలు అనడంతో రైతాంగం గంపెడాశలు పెట్టుకోగా వర్షం స్వల్పంగా కురవడం, సోమశిల జలాశయానికి నీరు ఏమాత్రం చేరకపోవడంతో అందరూ డీలాపడ్డారు. గత నవంబరునెలలో సగటు వర్షపాతం 215మి.మీగా నమోదు ఈదపా నవంబరు నెల ఆరంభమై 8రోజులు కాగా కనీసం గత ఏడాది వర్షపాతంలో ఐదవవంతుకూడా కురవలేదు. పైతట్టుప్రాంతాలనుండి కేవలం సాధారంగా రైతులు ఏడాదిలో తొలికారు, రెండవ కారు పంటలు సాగు అంటుంటారు. తొలికారుపంట అనేది ఖరీఫ్సీజన్ అని, ప్రతిఏటా జూన్నుండి అక్టోబర్ 31వరకు ఖరీఫ్గా ప్రభుత్వం నిర్ణయించింది. ఇక రెండవ కారుపంట అనేది అక్టోబర్నుండి మార్చి31వరకు పరిగణిస్తారు. ఈదపా ఖరీఫ్సీజన్లో ఆత్మకూరు నియోజకవర్గంలో సాగునీరు లేక పంటలు సాగుచేయలేదు. కాగా రబీసీజన్ ప్రారంభమై 40రోజులైంది. సోమశిల జలాశయంలో నీరు స్వల్పంగా ఉన్నందున డెల్టాకు, తమిళనాడుకు, కండలేరుకు, ఉత్తర,దక్షిణ కాలువలద్వారా చెరువులకు ఏమేరకు నీటిని విడుదలచేస్తారో, రబీసీజన్లో పంటలు సాగుచేసుకొని పండించుకోగలమా అనే బెంగ రైతులకు వెంటాడుతోంది. ఈపాటికే వరినార్లు పోయాల్సి ఉండగా నీటికొరతతో రైతులు ఇంకా పూనుకోలేదు. నదీపరివాహక ప్రాంతాల్లో బోర్లద్వారా నీటి సౌలభ్యం ఉన్నవారు స్వల్పంగా వరినార్లు పోశారు. ఆత్మకూరు మండలంలోనే వరి 10వేల ఎకరాల్లో సాగుచేయాల్సి ఉండగా రైతులు అటు ఆకాశంవైపు, ఇటు సోమశిల జలాశయం వైపు ఎదురుచూస్తున్నారు. అల్పపీడనప్రభావంతో వర్షం పుష్కలంగా కురుస్తుందని, పైతట్టు ప్రాంతాలనుండి సోమశిల జలాశయానికి నీరు ఓమోస్తరుగా చేరుతుందని ఆశపడ్డరైతులు నీరసపడిపోయారు. మళ్ళీ డిసెంబర్మొదటి వారంలో అలల్పపీడనం అన్న ప్రచారం సాగుతుండగా రైతులు ఆశగా ఎదురుచూస్తూ ఆవేదనలో ఉన్నారు. మరి వరుణదేవుడు కరుణిస్తాడేమో చూడాల్సి ఉంది. మంగళవారం ఆత్మకూరు డివిజన్లో వర్షపాతం పరిస్థితి చూస్తే సీతారామపురం మండంలో సున్న, ఉదయగిరి మండలంలో 12.2మి.మీ, మర్రిపాడు మండలంలో 2.2మి.మీ, ఆత్మకూరు మండలంలో 13.6 మి.మీ, ఏఎస్పేట మండలంలో 1.0మి.మీ, సంగం మండలంలో 7.8మి.మీ, చేజర్ల మండలంలో 39.2మి.మీ, అనంతసాగరం మండలంలో 25.4మి.మీ, కలువాయి మండలంలో 37మి.మీల వర్షపాతం నమోదైంది.

## రంగనాథ స్వామి ఆలయ ఈవోగా వెంకటేశ్వర్లు.

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని రంగనాథ స్వామి దేవస్థానం ఈవోగా డబ్బుగుంట వెంకటేశ్వర్లు తిరిగి బాధ్యతలు చేపట్టారు. దేవస్థానంలో అవినీతి నిరోధక శాఖ తనిఖీల అనంతరం ఈయన సెలవుపై వెళ్లారు. దీంతో వెంగమాంబ పేరంటాలమ్మ దేవస్థానం ఈవో ఉషకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టడం చర్చనీయాంశమైంది.

## బటన్ ముఖ్యమంత్రి బటన్ నొక్కి సాగనంపడానికి రైతులు రెడీ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మంగళవారం మాట్లాడుతూ, రైతాంగాన్ని వంచించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మిమ్మల్ని బట్టన్ నొక్కి ఆంధ్రప్రదేశ్ రైతులు సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా కరువుతోరైతాగం పంటలు వేసుకోలేక, వేసుకున్న పంటలను కాపాడుకోలేక దిక్కుతోచని పరిస్థితులు రైతాంగం ఉందని ఆయన అన్నారు. సంబంధిత శాఖకు సంబంధించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కనీసం కరువు పై సమీక్ష చర్చించిన సమావేశం నిర్వహించి రైతాంగం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ప్రభుత్వం పోలీసులు అడ్డం పెట్టుకొని గృహనిర్బంధాలు నోటీసులు ఇవ్వడం జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనం రైతుల తరఫున పోరాడుతున్న భారతీయ జనతా పార్టీ ఉడత బెదిరింపులకు బెదిరిపోదని తక్షణమే అరెస్టు చేసిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామిని మరియు నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మీకు పరిపాలించడం చేతకాకపోతే రైతులను పదేపదే నమ్మించి ,వంచనకు గురిచేస్తూ కాలయాపన చేస్తున్నది మీరు కాదా... అని ఆయన ప్రశ్నించారు .కనీసం ప్రాజెక్టులో నిర్వహణ నీటి పారుదల విషయంలో పరిజ్ఞానం లేనటువంటి మంత్రి అంబటి రాంబాబు వ్యవసాయ శాఖ కార్యాలయం దారి తెలియని వ్యవసాయ శాఖ మంత్రి ఈ రాష్ట్రం చేసుకున్న దౌర్భాగ్యం.నేడు జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ముసుగులో అటు రైతులను ఇటు కార్మికులను మరియు విద్యార్థులను ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతులకు కులానికి ఒక కార్పొరేషన్ పెట్టి రాష్ట్రంలోడ్రైవర్ట్ పాలిటిక్స్ తో రాష్ట్రాన్ని కుల రాజకీయాలతో, కక్షపూరిత పాలన సాగిస్తున్నారని, తక్షణమే ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి పంట బీమా అమలు చేయాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, నీటిని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్బంధిస్తామని ఆయన హెచ్చరించారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరిస్తున్న తీరు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలుతీసుకొనేవిధముగా మా వంతు ప్రయత్నాలు చేస్తామని ఆయన తెలిపారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డికి నీరాజనాలు.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో మంగళవారం స్థానిక మున్సిపల్ 21వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని వార్డు నాయకులతో కలిసి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆగిపోకుండా ఉండాలి అంటే మరల రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వాందే అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, షేక్ చెన్నయ్య, పార్థసారథి ,చిరంజీవి రెడ్డి , కనుమర్లపూడి వెంకట్ నారాయణ వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండల తహసిల్దార్ కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ పి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే గురించి వివరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య జూనియర్ అసిస్టెంట్ విఆర్వోలు ఎం హాజరతయ్యా పుల్లయ్య మీరావలి కంప్యూటర్ ఆపరేటర్ విశ్వ వి ఆర్ ఏ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కూరపాటి మదన్మోహన్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా లో ఉత్సాహంగా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను త్వరగా ప్రజలకు చేరవేస్తున్న యువకులను వైసిపి పార్టీ అధిష్టానం కొంతమంది ని గుర్తించి, వారిని సన్మానించడం జరిగింది. అదే విధముగా కోస్తా డివిజన్లో సోషల్ మీడియాలో అవార్డు వచ్చిన కూరపాటి మదన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సన్మానించారు. తోటి సభ్యులకు కూడా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా టీం కూడా పాల్గొన్నది.

# సమాజ ఉద్ధరణకు పూలే కృషి

## ఘనంగా 133వ జయంతి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** సమ సమాజం స్థాపించాలని, కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు, స్త్రీ విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన మహోన్నత వ్యక్తి మహనీయుడు జ్యోతిరావు పూలే అని జె.వి.వి నాయకులు వేము పెంచలయ్య అన్నారు. అనంతసాగరంలోని ఎస్సీ కాలనీ వద్ద గల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం 133వ జ్యోతిరావు పూలే వర్ధంతిని గ్రంథాలయ అధికారి డి నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సతీ సమేతంగా పూలే నాటి సామాజిక రుగ్మతులను రూపుమాపాలని, సమ సమాజ స్థాపన జరగాలని ఆకాంక్షిస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు, అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని గ్రంథాలయ భాండాగారి డి నారాయణరావు అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు



ఆయన జీవిత విశేషాలు, చేసిన ఉద్యమాలను గూర్చి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మహబూబ్ బాషా, అంగన్వాడి టీచర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండమీద కొండూరులో ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గత నాలుగు సంవత్సరాల కాలంలో నేరుగా లబ్ధిదారులకు చేరే విధంగా చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికేసాధ్యమని ఏఎస్ పేట మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఏఎస్పేట మండలంలోని కొండమీద కొండూరు గ్రామ సచివాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న చార్టులను నాయకులు ఆవిష్కరించారు అలాగే దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జేసీఎస్ మండల కన్వీనర్ పులిమివెంకట రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశాడని అందుకే రాష్ట్రానికి మరల జగన్మోహన్ రెడ్డి కావాలని తెలిపారు అలాగే వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి వారి ద్వారా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారికే అందే విధంగా చూస్తున్నారని తెలిపారు రాబోయే ఎన్నికల్లో మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు అలాగే ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వైయస్సార్ సిపి నాయకులు గోసల శ్రీనివాసులు రెడ్డి డి వెంకటేశ్వర్లు రెడ్డి సచివాలయ కన్వీనర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కాకర్ల ట్రస్ట్ ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం చెరువు గ్రామ సమీపంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ఆవరణలో మండలంలోని వెంకటాద్రి పాలెం గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు ఆ గ్రామానికి చెందిన ఉప్పు మస్తాన్ ప్రమాదవశాత్తు నడుము భాగానికి దెబ్బ తగిలి



బాధపడుతూ ఉన్నాడు అదేవిధంగా చల్లా రమణయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉండగా ఆ విషయాన్ని టిడిపి నాయకులు చల్ల హేమాద్రి చైర్మన్ సురేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో భోజనపు ఆనంద్ సంధి రెడ్డి మహేష్ తదితరులు ఉన్నారు

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండల తహసిల్దార్ కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ పి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే గురించి వివరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య జూనియర్ అసిస్టెంట్ విఆర్వోలు ఎం హాజరతయ్యా పుల్లయ్య మీరావలి కంప్యూటర్ ఆపరేటర్ విశ్వ వి ఆర్ ఏ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్పీడ్ బ్రేకరే మృత్యువు కు కారణం

## బైక్ అదుపుతప్పి ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**పొదలకూరు మేజర్ న్యూస్..** రోడ్డుపై పైప్ లైన్ కోసం తీసిన గుంతపై స్పీడ్ బ్రేకర్ వేయడంతో మోటార్ బైక్ పై వస్తున్న ఉపాధ్యాయుడు అదుపు తప్పి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.ఈ విషాదకర సంఘటన పొదలకూరు మండలం చాటగొట్ల - బిరదవోలు క్రాస్ రోడ్డుపై మంగళవారం చోటు చేసుకుంది. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి శేషాద్రి వాసు, పొదలకూరు ఇంచార్జ్ ఎస్ఐ ఐ. మస్తానయ్య మాట్లాడుతూనెల్లూరుకు చెందిన ఉమా శంకర్ (59) అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు పొదలకూరు రామ్ నగర్ పాఠశాలలో విధుల నిర్వర్తిస్తున్నాడు. విధులకు వస్తున్న క్రమంలో రోడ్డుకడ్డంగా వేసిన పెద్ద స్పీడ్ బ్రేకర్ దాటుతుండగా బైక్ అదుపుతప్పి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా

## ఆయనకు ఘన నివాళి...

## పొదలకూరు మండల బీసీ సంక్షేమ సంఘం



**పొదలకూరు మేజర్ న్యూస్..** పట్టణంలోనే నెల్లూరు రోడ్ లోని బీసీ భవన్లో ఘనంగా బీసీ సంక్షేమ సంఘం వారు నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొదలకూరు మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు బడుగు బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరూ నడుస్తామని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోవూరు వెంకటేశ్వర్లు పముజుల శంకరయ్య మన్నారపు రవి, మాడ రాధాకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ నాడునేడు మరమ్మత్తులకు శ్రీకారం





## - కార్యకర్తలకు శిక్షణ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫైస్2 మరమ్మత్తులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈమేరకు ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ ఆధ్వర్యంలో ప్రాజెక్టు స్థాయి అంగన్‌వాడీ కార్యకర్తల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లోని స్వంత భవనాలు కలిగిన అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు శిక్షణనిచ్చారు. నోడల్ ఆఫీసర్‌గా మూర్తి వ్యవరించారు. స్వంత భవనాలు ఉన్నచోట ఏదేని మరమ్మత్తులు అవసరమైతే వాటికి నిధులు మంజూరవుతాయని, శిక్షణ ప్రకారం కార్యకర్తలు అమలుచేయాలని సూపర్‌వైజర్ రత్నమ్మ కోరారు. నోడల్ ఆఫీసర్ మూర్తి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. బ్యాంకు ఖాతాలను ప్రారంభించాల్సిన విధానం, కమిటీల ఏర్పాటు, బడ్జెట్‌నుండి నిధుల స్వీకరణ, ఇండెంట్ విధానం, వ్యయం గురించి వివరాల నమోదు తదితర అంశాల గురించి మూర్తి సంపూర్ణంగా వివరించడంతోపాటు ప్రొసెక్టర్ ద్వారా స్క్రీన్‌పై ఆ వివరాలను ప్రయోగాత్మకంగా వివరించారు. అందరూ ఈ నియమాలను తుచ తప్పక పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తిచేసేలా, నాణ్యతగా జరిగేలా చూడాలని, నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించారు. చిన్నారులకు ఏమాత్రం అసౌకర్యం లేకుండేలా మౌళికవసతులు సక్రమంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే అంగన్‌వాడీనాడునేడు కార్యక్రమం అమలు చేస్తుందని మూర్తి పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, విజయలక్ష్మి, కస్తూరి, ఎస్.నాగేశ్వరి, పద్మావతి, రమాదేవి, సురేఖ, సుబ్బరత్నమ్మ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లీలాకళ్యాణమహోత్సవం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని శ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయంలో కార్తీకమాసం సందర్భంగా లీలాకళ్యాణమహోత్సవం నిర్వహించారు. అందరికీ కార్తీకమాసం అత్యంత పవిత్రం కాగా సోమవారం మరింత ప్రాధాన్యత కలిగినదిగా భావిస్తుంటారు. ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి -అన్నపూర్ణాదేవి అమ్మవార్లకు వేదమంత్రాలతో అత్యంత కోలాహలంగా వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అమ్మవారికి, స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు భక్తులు స్వామి వారికి కానుకలను సమకూర్చి శివకుమార్‌శర్మ(శివయ్యస్వామి)కు అందజేశారు. భక్తులు అధికంగా హాజరుకాగా వారందరికీ స్వామి,అమ్మవార్ల తీర్థప్రసాదాలను శివయ్య స్వామి అందజేశారు. ఈకార్యక్రమంలో అర్చకులు సంతోష్‌కుమార్‌స్వామి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఛలోకలెక్టరేట్ 1న -ఎస్‌ఎఫ్‌ఐ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 1వతేదీన ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించేలా నిర్ణయించారు. ఈమేరకు మంగళవారం ఆత్మకూరులోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీహర్ష పాల్గొని ప్రసంగించారు. విద్యారంగ అభివృద్ధికి ఇచ్చిన హామీలను ఈప్రభుత్వం అమలుచేయకుండా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఈసమస్యల పరిష్కారం కోసం తాము ఛలో కలెక్టరేట్ కార్యక్రమాలు చేపట్టనున్నామని, విద్యార్థులందరూ అధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని శ్రీహర్ష కోరారు. ఎంతో ఘనచరిత్ర కలిగిన నెల్లూరులోని విఆర్‌డిగ్రీకాలేజీలో డిగ్రీకోర్సును పున:ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. వసతి,విద్యా దీవెన పథకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆత్మకూరు కన్వీనర్ ఖాదర్‌బాషా, కోకన్వీనర్ చక్రి, కమిటీ సభ్యులు కార్తీక్, మనోజ్, శ్రీను, రాజశేఖర్, జాహిద్‌బాషా పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు షోకాజ్‌నోటీసులపట్ల ఆవేదనం, ఆగ్రహం

## జిల్లాలో 54మంది, ఆత్మకూరులో 15మంది

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం పట్ల వారితో ఆవేదన, ఆగ్రహం వ్యక్తమవుతోంది. విద్యార్థుల చేత నోటుపుస్తకాలు రాయించలేదని, సిలబస్ పూర్తిచేయలేదంటూ రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను తనిఖీ చేసి గుర్తించారంటూ ఉపాధ్యాయులకు సాధారణ నోటీసులు, షోకాజ్ నోటీసులు జారీచేశారు. మూడు రోజుల క్రితం మన జిల్లాలో 54మందికి నోటీసులివ్వగా ఆత్మకూరు నియోజకవర్గంలోనే 15మందికి ఇచ్చారు. ఈ విధంగా షోకాజ్‌నోటీసులివ్వడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సంబంధిత ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లుగా కన్పిస్తోంది. ఉపాధ్యాయులంతా ఈ పరిస్థితిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళనకు సమాయత్తమవ్వాలనే యోచనలో ఉన్నట్లుగా కన్పిస్తోంది. కాగా 54మందికి నోటీసులిచ్చారనే విషయం సంబంధిత ప్రతినిధులతో మాట్లాడితే అధికారుల తనిఖీలకు సంబంధించి ఈ నోటీసులు ఇచ్చారని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చేసిన తనిఖీల నివేదికలు ఇంకా ఉన్నతాధికారులకు చేరలేదని, అవి చేరితే అధికంగా ఉపాధ్యాయులకు నోటీసులు అందే పరిస్థితి ఉందన్నారు. మొత్తంమీద ఈ షోకాజ్ నోటీసుల పర్వంతో ఉపాధ్యాయులంతా కలవరపడుతూ ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నట్లుగా పలుచోట్ల వారిమధ్య జరిగే చర్చలను బట్టి తెలుస్తోంది. మరి పరిణామాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది.

## నేటి యువత మహాత్మా పూలే ని ఆదర్శంగా తీసుకోవాలి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు AMC మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెర్నేటి కోటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో AMC సభ్యులు మరియు ఆఫీసు సిబ్బంది తో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో AMC ఛైర్మన్ పెర్నేటి కోటేశ్వర రెడ్డి జ్యోతిరావు పూలే చేసిన గొప్ప సేవలు గురించి కొనియాడారు. పూలే కుల వివక్ష మీద అలుపెరుగని పోరాటం చేసి కుల నిర్మూలన కోసం నిరంతరం పోరాడారు.బాల్య వివాహాలు నిర్మూలన కి ప్రతీ క్షణం చివరి వరకు పోరాటం జరిపారు.. మహిళలు ప్రతీ ఒక్కరూ చదువుకోవడం ప్రతీ ఒక్కరి కర్తవ్యం గా మహిళా లోకానికి తెలియ చేసి మహిళలని సమాజం లో గుర్తింపు తెచ్చారు. అందుకే నేటి యువత మరియు మహిళలు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలు కొనసాగించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో AMC సభ్యులు స్వర్ణ ప్రసాద్,, తాటిపర్తి వెంకటేశ్వర్లు , మార్కెట్ కమిటీ సెక్రటరీ ఉమా పతి రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిరోధం సమిష్టి బాధ్యతగా భావించాలి -ఎండివో ఐజాక్‌ప్రవీణ్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** బాల్యవివాహాల నిరోధం సమాజంలోని అందరూ సమిష్టి బాధ్యతగా భావించేలా గ్రామీణ స్థాయి నుండి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిడివో, మండలస్థాయి బాల్యవివాహాల నిరోధకం, సమన్వయం కమిటీ ఛైర్మన్ ఐజాక్‌ప్రవీణ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ బాలికలు, బాలింతలకు 2006బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. మండలంలో 12నుండి 18సంవత్సరాల బాలికల వివరాలు సేకరించి వారికి బాల్యవివాహాల వలన కలిగెడి నష్టాలగురించి అవగాహన కల్పించాలన్నారు. అవసరమైనసమయంలో 1098హెల్ప్‌లైన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఎంపిడివో పేర్కొన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో మహిళాపోలీస్ మరియు గ్రామకమిటీ ద్వారా ప్రతి శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించి నివేదికలను ఐసిడిఎస్ అధికారులకు పంపాలన్నారు. ఈకార్యక్రమంలో మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అనూషా, క్రెడ్, ఆర్‌పిడిఎస్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వాగాల శ్రీహరి, సిద్ధం పెంచలనరసయ్య, ఐసిడిఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతివ్యవసాయంతో స్వల్ప వ్యయం -అధిక ఆదాయం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రకృతివ్యవసాయ విధానం రైతులకు స్వల్ప వ్యయం, అధిక ఆదాయంగా ఉంటుందని ఏపిసిఎన్‌ఎఫ్ ఎం.టి ఏ.వి.లక్ష్మి, పుట్టుబోయిన సుబ్బరాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులోని సంఘమిత్రకార్యాలయంలో ప్రకృతివ్యవసాయం గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మి ,సుబ్బరాయుడు ప్రసంగిస్తూ సాధారణ సేద్యం విధానంలో వరిసాగుకు పెట్టుబడులు అధికంగా ఉండడం, చీడపీడల బెడద తీవ్రంగా ఉండడం , రైతాంగం నష్టపోవడం జరుగుతుందన్నారు. ప్రకృతివ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి లాభపడవచ్చున్నారు. అలాగే కూరగాయలను ఏటిఎం మాడల్‌లో 20సెంట్ల భూమిలో 25నుండి 30రకాల కూరగాయలు, ఆకుకూరలు, తీగజాతీ,గడ్డజాతి, ఇంకా ఇతర రకాలు సాగుచేస్తే నిరంతర ఆదాయం ఉంటుందని, సాగుకు పెట్టుబడి స్వల్పమని, నీటి ఆవశ్యకత తక్కువేనని వారు వివరించారు. . ఈకార్యక్రమంలో వైకెపి ఏపిఎం వెంకమ్మ, సిసిలు మాలకొండయ్య, శ్రీను, విజయమ్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం సచివాలయ పరిధి లో వై ఏ పీ నీడ్స్ జగన్ కార్యక్రమం




**తడ మేజర్ న్యూస్ :**రామపురం సచివాలయం పరిధిలో మంగళవారం తడ మండల ఎంపీడీవో ఆమోస్ బాబు అద్వర్యం లో ఏ పీ కి జగనే ఎందుకు సీఎం కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు తడ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కెలవి ఆరుముగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు , ముందుగా ఇంటింటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ కు జగన్మోహన్ రెడ్డి ఎందుకు సీఎం కావాలనే విషయాన్నీ వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు,ఈ సందర్భముగా సచివాలయం పరిధిలో వైసిపి జెండా ను ఆర్ముగం చేతులు మీదుగా ఆవిష్కరించారు,అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ అందించే పథకాల వివరాలను తెలిపే బోర్డును ప్రారంభించారు, అనంతరం జరిగిన సమావేశం లో ఆర్ముగం మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని , ప్రతి పేదవానికి ఏదో ఒక రూపేనా జగనన్న అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు . ఈ కార్యక్రమంలో రామాపురం సర్పంచ్ టీ కే శ్రీనివాసన్ , ఎంపీటీసీ రాధాకృష్ణ , సుధాకర్ , రమేష్ వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు.

**చిట్టమూరు మేజర్ న్యూస్** రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు అన్నారు.మంగళవారం చిట్టమూరు శ్రీ శక్తి భవనంలో రైతులకు అవసరమైన విద్యుత్ పరికరాలు,వ్యవసాయ మోటార్లు, పంపుసెట్లు,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న, సన్న కారు రైతాంగానికి వైకాపా ప్రభుత్వం జలకళ ద్వారా ఏర్పాటుచేసిన బోరు పాయింట్లకు అవసరమైన మోటార్లను పంపిణీ చేశామన్నారు. ఒక్కో రైతుకు 70 వేల రూపాయల విలువైన సామాగ్రిని 25 మంది వరకు రైతులకు పంపిణీ చేశారు. రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు వైకాపా ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. రైతుల కోసం సబ్సిడీ రుణాలు,విత్తనాలు,రైతు భరోసాను అమలు చేస్తూ రైతాంగానికి అండగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. రైతాంగానికి అవసరమైన వసతుల ఏర్పాటుకు అధికారులు బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరిన ఆయన రైతాంగానికి అందుబాటులో ఉండి మరిన్ని బోరు పాయింట్లు,విద్యుత్ మోటార్ పరికరాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్.కె అబ్దుల్ రెహమాన్, చిట్టమూరు పిఏఎసిఎస్ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు వంకా రమణయ్య, శ్రీహరిరెడ్డి,రాజశేఖర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, వేమాల సుబ్బయ్య, ఎల్లూరు సర్పంచ్ సుమతి రెడ్డి, ఈఓపిఆర్డి మనోహర్ గౌడ్, అధికారులు,నాయకులు పలువురు పాల్గొన్నారు.



## మరలా జగనన్ననే ప్రజల ఆశీర్వదిస్తారు : ఎంపీపీ తూమాటి

**చేజర్ల, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ప్రజలు ఆశీర్వదించి 2024లో ముఖ్యమంత్రిగా చేస్తారని చేజర్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చేజర్ల మండలం నెర్నూరు గ్రామ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి ఆవిష్కరించారు. అంతరం ఆంధ్రాకు జగనన్నే కావాలి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబానికి సంబంధించిన ప్రభుత్వ పథకాల వివరాలు పథకాల లబ్ధి తదితర విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదలు బడుగు బలహీన వర్గాలందరూ సుఖశాంతులతో ఉన్నారని తెలియజేస్తూ ,అన్ని వర్గాల ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. అలాగే 2024లో ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గా మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని అగ్రగామిగా నియోజకవర్గం అభివృద్ధి చేస్తూ యువతకు ఉపాధి కల్పిస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గం నిలుపుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ నెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి,సంగటి రామకృష్ణ రెడ్డి, పలుకూరి శ్రీనాథ్ రెడ్డి,శంకర్ రెడ్డి, వరదారెడ్డి,అధికారులు ఎంపీడీవో యస్ కె కరిముల్లా ,పంచాయితీ కార్యదర్శి రామయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.



## జగనన్న పాలనలో బడుగులకు రాజ్యాంగ పలాలు

### నేదురుమల్లి హరిచంద్ర రెడ్డి

**కోట, మేజర్ న్యూస్** దేశంలోఎక్కడా లేని విధంగా జగనన్న పాలనలో బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ పలాలు అందుతున్నాయని వైయస్సార్సీపి యువ నాయకులు హరిశ్చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తపాలెం సచివాలయంలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లిహరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేరవేస్తున్న ఏకైక పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మాట తప్పని మడమ తిప్పని నేతగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మేనిఫెస్టోను నూరు శాతం అమలపరచి చూపించిన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ,రైతుల సంక్షేమం, విద్య, వైద్యం సజావుగా సాగాలంటే మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ బందెల ప్రసన్న, ఎంపీడీవో మారెళ్ళ భవాని , ఈవో పి ఆర్ డి నయీమ్ ,వైఎస్ఆర్సిపి యువ నాయకులు నేతురు మల్లి హరిచంద్ర రెడ్డి,జె సి ఎస్ కన్వీనర్ షేక్ మోబీన్ బాషా, పెనుపోలు దయాకర్ రెడ్డి ,పెనుబోలు శ్యాంప్రసాద్ రెడ్డి ,నేదురుమల్లి హరిప్రసాద్ రెడ్డి ,గాలి శ్రీనివాసులు రెడ్డి ,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి

### - సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

### వుల్లిపాయల శంకరయ్య

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వుల్లిపాయల శంకరయ్య, డాక్టర్ కె.రాజేష్ విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పూలే దంపతులు వారి జీవితకాలమంతా బడుగు బలహీన వర్గాలను చైతన్య పరుస్తూ వారి అభివృద్ధి కోసం పాఠశాలలను స్థాపించుటలో బ్రిటిష్ వారితో పోరాడి ఏర్పాటు చేయుట, స్త్రీ విద్య కోసం పూలే సతీమణి ఉపాధ్యాయినిగా తీర్చిదిద్ది స్త్రీలకు విద్యను అందించారని, సతీ సహగమనం, శిరోమండన వంటి ఆచారాలను నిరోధించుటలో ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇటువంటి మహనీయుని జీవిత చరిత్ర భారతదేశ వ్యాప్తంగా



పాఠ్యాంశాలలో చేర్చాలని, ప్రతి నియోజకవర్గంలోనూ పూలే భవనాలు ఏర్పాటుచేసి బడుగు బలహీన వర్గాల శుభకార్యములకు ఉచితంగా ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ కె.రాజేష్, టి.బాబు రెడ్డి, సి.వెంకటేశ్వర్లు, బి.శ్రీనివాసులు, కె.విజయరామరాజు, మహిళా నాయకురాలు సిహెచ్ ఉమామహేశ్వరుని సన్మానించారు. పై కార్యక్రమంలో మురళి, విజయ్ కుమార్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 120 హెక్టార్లు మొక్కలు పెంపకం. డీఎఫ్ఓ

**ఉదయగిరి మేజర్ న్యూస్** 2023 -24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 120 హెక్టర్లు మొక్కలు పెంపకానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా అటవీశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక అటవీశాఖ కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే 80 హెక్టార్లు మొక్కల పెంపకం చేపట్టామని మిగిలిన 40హె టార్లు మొక్కలు పెంపకం డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు జిల్లాలో 354 కేసుల్లో ఉన్న పాత ముద్దాయిలను పోలీసుల సహకారంతో అరెస్టు చేయనున్నట్లు తెలిపారు వీఎస్ఎస్లో సుమారు 1.71 మెట్రిక్ టన్నుల జామాయిల్ దిగుబడి ఉండగా ఇప్పటివరకు 90000 మెట్రిక్ టన్నుల జామాయిల్ హార్వెస్టింగ్ చేశామన్నారు జామాయిల్ విక్రయం ద్వారా వచ్చిన నగదు 50 శాతం గ్రామాల అభివృద్ధికి మరో 50శాతం అడవుల అభివృద్ధికి ఉపయోగించడం జరుగుతుందన్నారు ఎర్రచందనం అక్రమ రవాణాలో పట్టుబడిన వాహనాలను డిసెంబర్లో వేలం పాట నిర్వహిస్తామన్నారు అడవుల్లో పులి చిరుతపుల్లో ఇతర వన్యప్రాణుల సంఖ్య పెరుగుతుండడం శుభ



పరిణామన్నారు అడవులు అగ్నికి ఆహుతి కాకుండా ముందస్తు చర్యలు చేపతున్నామన్నారు జిల్లాలో ఐటిసి సహకారంతో 150 హెక్టార్లో మొక్కల నాటడం లక్ష్యంగా కాగా ఇప్పటివరకు 120 యాక్టర్లు మొక్కలు నాటేమన్నారు అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ లు భోగ్యం శ్రీనివాసులు వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పసుపోషకులకు అందుబాటులో ఉండాలి



**ఉదయగిరి మేజర్ న్యూస్** గ్రామాల్లో పశు వైద్య సిబ్బంది పసుపోషకలకు అందుబాటులో ఉండాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉదయగిరి పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు శశిధర్ పేర్కొన్నారు మంగళవారం పట్టణంలోని బిట్ 1ఆర్బికే సెంటర్ లో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ చివరినాటికి పసువు లకు పసువు సంరక్షణ కార్డులు పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు ఉదయగిరి సీతారాంపురం మండలాలకు సంబంధించి 4850 పశు సంరక్షణ కార్డులు వచ్చాయన్నారు నిరోధక టీకాలను ముందస్తుగా4నుండి 8 నెలల దూడలకు గుర్తించి వేయాలన్నారు అన్ని రకాల టీకాలు సకాలంలో పశువులకు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు అనూష వినయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ వోలు బాధ్యతగా పని చేయాలి



**ఉదయగిరి మేజర్ న్యూస్**మండలంలోని బిఎల్వోలు బాధ్యతగా పనిచేయాలని తాసిల్దార్ సానా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక కార్యాలయంలో సూపర్వైజర్లు బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గుర్తించి వారి ఓటు హక్కు కల్పించాలన్నారు ఇంటింటికి తిరిగి ఓటర్లు జాబితాలో చనిపోయిన వారు డబుల్ ఎంట్రీ పేర్లను శాశ్వతంగా తొలగించాలన్నారు ఒక కుటుంబంలో ఓటర్లు అంతా ఒకే పోలింగ్ కేంద్రంలో వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో డిటి ఫజిః సీనియర్ సహాయకులు సందాని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 18 సం, రాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోండి... తాసిల్దార్ నాగరాజు..



**సంగం.మేజర్ న్యూస్.**సంగం లోని పలు ప్రాంతాలలో ఆత్మకూరు ఆర్డీవో మదులత మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలలో తహసిల్దార్ నాగరాజు ,బిఎల్వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ వెరిఫికేషన్ చేశారు. ఇంట్లో నూతన ఓటు నమోదు చేసుకునే వారు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చనిపోయిన వారి ఓట్లు తొలగించారా లేదా అని పరిశీలించారు. 18 నుండి 21 సంవత్సరంలోపు ఉన్న యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలకు రిజిస్ట్రేషన్ ప్రారంభం

**వింజమూరు మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర తేడా పోటీలకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రారంభమైందని మెప్మా పీడీ రవీంద్ర తెలిపారు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ ఎంపీటీసీలు సర్పంచులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల పుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో క్రీడాకారులు వారి ప్రతిభలో చూపవచ్చునన్నారు ప్రతి దశలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడంతో పాటు విజేతలకు సర్టిఫికెట్లు మెమొంటోలను నగదు పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని తెలిపారు 15 సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలందరినీ పోటీలలో భాగస్వాములు అయ్యేలా ఓపెన్ మీట్ పోటీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ప్రధానంగా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు వాలీబాల్ కోకో కబడ్డీ బాల్ బ్యాడ్మింటన్ డబుల్స్ లో సాంప్రదాయక యోగ టెన్నికాయిట్ మార్ధన్ పోటీలు ఉంటాయన్నారు తొలిదశలో గ్రామ సచివాలయ పరిధిలో పోటీలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు విజేతలైన వారు మండల స్థాయిలో పోటీ పడాల్సి ఉంటుందన్నారు అలాగే మండలంలో గెలుపొందిన విజయతలు నియోజకవర్గస్థాయిలో నియోజకవర్గ స్థాయిలో విజేతలైన వారు జిల్లా స్థాయిలో ఆడాల్సి ఉంటుందని తెలిపారు జిల్లా స్థాయిలో విజేతలైన వారు రాష్ట్రస్థాయి లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు మంగళవారం నుండి డిసెంబర్ 13 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు ఔత్సాహిక క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదన్ రెడ్డి ఏవో కామేశ్వరరావు ఫిజికల్ ఎడ్యుకేషన్ పిడి లు పీఈటీలు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

### జనార్ధన పురం గ్రామంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం

**వింజమూరు మేజర్ న్యూస్** మండలంలోని చాకల కొండ పశు వైద్య కేంద్రం పరిధిలోని జనార్ధనపురం గ్రామంలో డా.కొమ్మి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పశు పోషకులకు పశు విజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు పశు పోషకులకు పశు పోషణలో తగు సలహాలు, సూచనలు, ముందస్తుగా జబ్బులు రాకుండా నివారణ టీకాలు గురించి,అలాగే అత్యవసర పశు వైద్య నిమిత్తం 24గంటలు పనిచేసే 1962 అంబులెన్స్ గురించి తెలియజేశారుజీవాల్లో పారుడురోగం నివారణ టీకాలు , పశు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ గురించి వివరించటం జరిగినది.
ఈ కార్యక్రమంలో రైతు బరోసా కేంద్ర పశు వైద్య సహాయకులు మహేశ్ గోర్ల,హజరత్తయ్య , పాడి రైతులు పాల్గొన్నారు

### వాకాడు గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతి



**వాకాడు మేజర్ న్యూస్**వాకాడు లోని .బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదే పాఠశాల ఉద్యోగైనటువంటి పనబాక హేమంత్ జన్మదిన సందర్భంగా ఐదో తరగతి చదువుతున్న 75 మంది విద్యార్థులకు టేబుల్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామానుజులాచార్యులు గారు, అదేవిధంగా వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సాధారణ సర్వసభ్య సమావేశం..

### ఎంపీపీ.పద్మావతమ్మ..

### ఎంపీడీవో గోపి..

### తాసిల్దార్ నాగరాజు..



**సంగం.మేజర్ న్యూస్.**సంగం ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ గోపి,తాసిల్దార్ నాగరాజు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్పంచ్ లు,ఎంపిటిసి లు,అధికారులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు అధికారులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధి పై అధికారులు శాఖల వారీగా వివరించారు.పలువురు సర్పంచ్ లు,ఎంపిటిసి లు తమ గ్రామ పరిధి లో ఉన్న సమస్యల గురించి అధికారుల దృష్టికితీసుకెళ్లారు.సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అధికారులు వారికి తెలిపారు. ప్రధానంగా మండలంలో జరుగుతున్న భూముల రీ సర్వే కు ప్రజాప్రతినిధులు సహకరించి రి సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగేలా చూడాలని తహాసిల్దార్ నాగరాజు వారికి సూచించారు.ఈ కార్యక్రమం లో వైసీపీ సీనియర్.నాయకులు రఘునాథ్ రెడ్డి,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న ఎందుకు కావాలో...... ఇంటింటికి తెలియజేయండి

### మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ముత్తుకూరు నవంబర్ 28( మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ఎందుకు కావాలో అనే విషయాన్ని సమగ్రంగా ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని అధికార పార్టీ నాయకులు గృహ సారధులు, గ్రామ వాలంటీర్లకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం కృష్ణపట్నం గ్రామ సచివాలయం నందు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కృష్ణపట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా మండల ఎంపీపీ గండవరం సుగుణ, గ్రామ సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, సచివాలయం డిడిఓ బి మస్తానయ్య, గృహ సారదులు, గ్రామ వాలంటీర్లు విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పరోక్ష ప్రయోజనాల చార్ట్ ను సచివాలయం ప్రాంగణంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ నేపధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరిపాలనలో కృష్ణపట్నం గ్రామానికి 37 కోట్ల రూపాయలు నేరుగా ప్రజలకు అందించామని దానికి సంబంధించిన చార్ట్ ఇక్కడ ఉందన్నారు. తదుపరి మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లు, కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు ,గ్రామ వాలంటీర్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ గండవరం సుగుణ మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రుణమాఫీ చేయలేక చేతులెత్తేసారని విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారు విషయాన్ని ప్రజలకు తెలియపరచాలని ఎంపీపీ కోరారు. సచివాలయాల మండల కన్వీనర్ ప్రసాద్ మాట్లాడారు. గత ప్రభుత్వం 600 హామీలు ఇచ్చి ఆరు హామీలు కూడా నెరవేర్చలేకపోయిందని అన్నారు. రోజుకు 15 ఇళ్లకు వెళ్లి జగన్ ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలో విషయాన్నీ తెలియపరచి వాస్తవాలు వివరించాలన్నారు. అంతకుముందు సచివాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంయుక్తంగా జెండాను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం-అదాని ఫౌండేషన్.



**ముత్తుకూరు నవంబర్ 28 (మేజర్ న్యూస్)** మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ సంయుక్తంగా భరోసా కల్పించింది . మంగళవారం స్వయం సహాయక బృందం, మహిళా సంఘాలు, జీవనోపాధి సంఘాలు, అదానీ ఫౌండేషన్ సిబ్బంది ఈ కార్యక్రమం నిర్వహించారు. మహిళా గ్రూపు యూనిట్ల సభ్యులందరూ తమ ఉత్పత్తులు, మార్కెటింగ్ మరియు జీవనోపాధి వివరాల గురించి మాట్లాడారు. హెర్బల్ హ్యాండ్ వాష్ లిక్విడ్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, శానిటరీ ప్యాడ్స్, క్యాటరింగ్ ఫుడ్ సర్వీసెస్, ఊరగాయల తయారీ, జనపనార సంచుల తయారీ గురించి చెప్పడం జరిగింది. వారియర్స్ ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన, యోగా సెషన్లు, వైద్య చికిత్స, రెఫరల్ హెల్త్ ట్రీట్మెంట్ మొదలైనవాటిని పంచుకున్నారు. యు ఎల్ ఐ సి అధ్యాపకులు పిల్లల విద్య పురోగతి, తల్లిదండ్రులు మరియు సమాజ ప్రమేయం మరియు బాధ్యతలు తీసుకోవడం, తల్లిదండ్రుల సమావేశాలు మొదలైన వాటిని పంచుకున్నారు. అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జి జె రావు మాట్లాడారు. అన్ని మహిళా గ్రూపులు, జీవనోపాధి గ్రూప్ సభ్యులు వారి సహకారం మరియు అదానీ ఫౌండేషన్ ప్రమేయాన్ని అభినందించారు. మెటీరియల్ హ్యాండ్వాష్ లిక్విడ్, ఫ్లోర్ క్లీనర్, ఫుడ్ క్యాటరింగ్ మొదలైనవాటిని అందించడానికి మహిళా సమూహాలను ప్రోత్సహించారు.మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేసేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టేందుకు స్మార్ట్ విలేజ్లను రూపొందించాలని ఏకేపీఎల్ సీఓఓ సంజయ్ కోథా మహిళలకు సూచించారు. కార్పొరేట్ వ్యవహారాల అధిపతి జి వేణుగోపాల్ మాట్లాడుతూ మహిళలు వారి ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాలు, జీవనోపాధి సమూహాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సాహం కల్పిస్తామన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ మరియు అదానీ ఫౌండేషన్ కమ్యూనిటీ మహిళలకు మద్దతు మరియు ప్రోత్సాహం మరియు వారి జీవనోపాధి కార్యకలాపాలను అభివృద్ధి చేస్తాయని ఆయన తెలిపారు . శ్రీ. సి ఓ ఓ సంజయ్ కోతా, హెచ్ ఆర్ హెడ్ మాట్లాడారు గణేష్ సంయుక్తంగా మాట్లాడారు. సమాజ అభివృద్ధికి తమ మద్దతు మరియు సేవలను అందించినందుకు మహిళా గ్రూపులు మరియు సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ హెడ్ రాజేష్ రంజన్ గంగా సతీష్, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, మృత్యుంజయ రామ్, వేల రమేష్‌బాబు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించిన. బెనోమి



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో వరల్డ్ ఎయిడ్స్ డే వారోత్సవాల సందర్భంగా మంగళవారం సార్ట్స్ ఆధ్వర్యంలో జవహర్ భారతి కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బెనోమి మాట్లాడుతూ, ఎయిడ్స్ గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ మేనేజర్ సిబ్బంది హేమలత , గౌతమి, ప్రశాంతి, శివకుమార్ మరియు జె బి కాలేజీ ప్రిన్సిపాల్ సన్నీ వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### కోవూరుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఏపీ సి ఆర్ పి యఫ్ లీడర్స్.



**బోగోలు మేజర్ న్యూస్:-**ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు బోగోలు మండల ఉపాధ్యక్షులు బాలరాజు ఆధ్వర్యంలో మంగళవారం కోవూరుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు సంబంధించి వసతుల పై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారనే అంశాలపై చర్చించామని తెలిపారు.ఆసుపత్రిలో డాక్టర్స్ ప్రజలకు మంచి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి ఆవరణం పరిశుభ్రంగా ఉందని అన్నారు. డాక్టర్స్ రోగులకు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పిస్తున్నారని, ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జిహారిక, హెల్త్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, వినియోగదారుల ఫోరం బోగోలు మండల ఉపాధ్యక్షులు బాలరాజు, సెక్రటరీ రాయుడు, అబ్రహం , ఫోరం సభ్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### దేశంలో విద్యాదానం చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే....

### విద్యలో కుల నిర్మూల కోసం పోరాడిన వ్యక్తి పూలే... తాసిల్దార్ నాగరాజు...



**సంగం. మేజర్ న్యూస్.** భారతదేశంలో విద్యా దానం చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని మండల తాసిల్దార్ నాగరాజు పేర్కొన్నారు.ఈ సందర్భంగాసంగం లోని తహాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగరాజు తన సిబ్బందితో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాసిల్దార్ నాగరాజు మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల,ఈరోజు అత్యున్నత స్థాయిలో ఉన్నారంటే,దాని కారణం పూలే అన్నారు.విద్యలో కుల నిర్మూలన కోసం పోరాడిన వ్యక్తి పులే అన్నారు. మహిళల్లో విద్యను ప్రోత్సహించేందుకు పోరాడారన్నారు. భారతదేశంలో విద్య వ్యాప్తిని విద్యా దానం చేసిన కుటుంబం పూలే కుటుంబం అని అన్నారు. దేశవ్యాప్తంగా అనేక పాఠశాలలను పూలే తన సొంత నగదుతో కట్టారని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అన్నారు. పేద వర్గాల వారు అందరూ తప్పనిసరిగా జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్,ఆర్ ఐ రాజ నారాయణ, వి ఆర్వో లు పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్ర క్రీడల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి ఆర్డీఓ శీననాయక్.

**బోగోలు మేజర్ న్యూస్:-** ఆడుదాం ఆంధ్ర క్రీడల కు సంబంధించి రిజిస్ట్రేషన్ ను కావలి ఆర్డీవో శీనా నాయక్ మండలంలోని విశ్వనాథరావుపేట మరియు బోగోలు సచివాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.అధికారుల కు పలు సూచనలు చేశారు.ఆడుదాం ఆంధ్ర 5 రకముల క్రీడలకు సంబంధించి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమయ్యాయి అని రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని వాలంటీలను మండల విద్యాశాఖ అధికారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో వెంకట సుబ్బారావు మరియు తాసిల్దార్ హేమంత్ కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు గండూరి శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి భాషా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దామవరంలో ఎయిర్ పోర్టు నిర్మించేది తెలుగుదేశం పార్టీయే....! - మాలేపాటి.





**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళ వారం "చలో దామవరం" కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు నగర మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర తో కలిసి వందలాది సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని దగదర్తి మండలం దామవరం విమానాశ్రయ భూముల్లో అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న గ్రావెల్ అక్రమ రవాణాను, ఆయా గుంతలను చూపుతూ,పత్రికా లేకరులకు వివరించారు. సైకో సీఎం డౌన్ డౌన్ విమానశ్రయ భూముల్లో జరిగిన అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై విచారణ చేపట్టాలిచేతకాని సీఎం దిగిపోవాలి అంటూ నినాదాలు చేశారు.విమానాశ్రయ నిర్మాణానికి నారా చంద్రబాబునాయుడు చేసినటువంటి పైలాన్ కు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ, వై.సి.పి నాయుకులు చేస్తున్న గ్రావెల్ దోపిడీని ఖండిస్తున్నామని, ఎయిర్ పోర్టు భూముల్లోనే ఇంతటి అవినీతికి పాల్పడ్డ వైసిపి నాయకుల్ని ఏమనాలో అర్థం కావడం లేదని వాపోయారు.

ఏది ఏమైనా 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేది ఖాయమని. విమానాశ్రయాన్ని మేమే పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలి





## ... జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

**నెల్లూరు (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్**రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని జెడ్పి చైర్ పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ కోరారు. మంగళవారం జడ్.పి. సమావేశ మందిరంలో జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ, జడ్పీవైస్ చైర్ పర్సన్ శ్రీమతి చిగురుపాటి ప్రసన్న అధ్యక్షతన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బి శాఖలు చేపట్టిన అభివృద్ధి పనులు, వ్యవసాయ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వివిధ సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ స్థాయీ సంఘాల సమావేశాల్లో ఆయా శాఖల ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల పనుల పురోగతిని సంబందిత శాఖల అధికారులు, చైర్ పర్సన్ కి, స్థాయి సంఘాల సభ్యులైన జడ్.పి.టి.సి సభ్యులకు తెలియచేయడం జరిగింది.వివిధ స్థాయి సంఘాల్లోని సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వివిధ గ్రామాల్లో అంతర్గత రోడ్లు అద్భుతంగా ఉన్నాయని, అయితే గ్రామాల నుండి సమీప పట్టణాలకు, మండల కేంద్రాలకు అనుసంధానమైన రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని యుద్ధప్రాతిపదికన వెంటనే మరమ్మత్తులు చేయించాల్సిన అవసరం ఉందని సభ్యులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.తొలుత జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ, 334 సచివాలయ భవనాలను, 238 ఆర్ బి కే లను, 142 ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా నాబార్డు నిధులతో 32 అంగన్వాడి భవనాలను పూర్తి చేసామన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేసేందుకుగాను185 కోట్లతో 222 పనులు గుర్తించి 38 ప్యాకేజీలుగా మంజూరు కాబడి టెండర్ దశలో ఉన్నాయన్నారు.

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా చేపట్టిన పనులను వివరిస్తూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటివరకు 2 లక్షల 16 వేల కుటుంబాల్లోని 4 లక్షల 11వేల కూలీలకు పని కల్పించామని, ఇందుకుగాను 429 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వై ఎస్ ఆర్ క్రాంతి పథం, వైయస్సార్ సున్నా వడ్డీ, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, జగనన్న పాలవెల్లువ, జగనన్న తోడు, వైయస్సార్ భీమా,వైయస్సార్ పెన్షన్ కానుక తదితర పథకాలు ద్వారా గ్రామీణుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేస్తున్నామన్నారు.పరిశ్రమల శాఖ ప్రగతిని వివరిస్తూ జిల్లాలో భారీ, మెగా పరిశ్రమలు 37,625 కోట్ల రూపాయల పెట్టుబడితో 13833 మందికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు, సింగిల్ డెస్క్ విధానంలో ఇప్పటివరకు 1115 దరఖాస్తులు రాగా, 1080 అనుమతులు మంజూరు చేశామన్నారు.అదేవిధంగా వ్యవసాయ శాఖ, విద్యా శాఖలో నాడు నేడు అభివృద్ధి పనులు, వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా జరుగుచున్న పనుల విషయాలపై స్థాయి సంఘ సమావేశాల్లో సంబందిత శాఖల అధికారులు జడ్.పి. చైర్ పర్సన్ కు , సంబందిత కమీటీల జడ్.పి.టి.సి సభ్యులకు వివరించారు. ఈ సంధర్భంగా జడ్.పి. చైర్ పర్సన్ శ్రీమతి అరుణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వాటిని ప్రజలకు సకాలంలో అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయాలన్నారు. ఆయా పథకాల పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ స్థాయి సంఘ సమావేశాల్లో శాసనమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ భూపతి చిరంజీవి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీధర్, హౌసింగ్ పిడి నాగరాజు, వ్యవసాయ శాఖ జెడి సత్యవాణి, డి ఇ ఓ గంగా భవాని, సర్వ శిక్ష ఎపిడి ఉషారాణి, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహాత్ముడు జ్యోతిరావు పూలే వర్ధంతి.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతికార్యక్రమం నిర్వహించారు. నాయుడుపేట బస్టాండ్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు జువ్వల పాటి మస్తాన్ మాట్లాడుతూ అంటరానితనం,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే అన్నారు.సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు,మహిళలకు విద్యా అవకాసం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు సమయపాలెం రామయ్య, నాయుడుపేట మండల అధ్యక్షులు వినుకొండ శివ,టౌన్ అధ్యక్షులు ఆవులు వినోద్,అధ్యక్షులు వెలుగు గురు శేఖర్, బీసీ నాయకులు వినుకొండ ధనంజయ, ఇమిడి సెట్టి వెంకటేశ్వర్లు, నూర్ భాషా సంఘం అధ్యక్షులు సులేమాన్, కాశి,నాగరాజు, ప్రసాద్,మనోహర్,షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## మేరీ వృద్ధ ఆశ్రమంలో వనభోజనాలు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని మేరీ వృద్ధ ఆశ్రమంలో మంగళవారం నాడు నాయుడుపేట పట్టణానికి చెందిన ఓడూరు రవీంద్రారెడ్డి ప్రమీలమ్మల కుమారుడు మహీంద్రా రెడ్డి తో కలసి వృద్ధాశ్రమంలో వనభోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వృద్ధులతో కలిసి భోజనం కార్యక్రమా లు నిర్వహించి వృద్ధులకు దుప్పట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ వృద్ధులను ఆదరిస్తున్న ఆశ్రమ నిర్వాహకుల సేవలను కొనియాడుతూ ఆశ్రమం నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వనభోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించిన రవీంద్రారెడ్డి ప్రమీలమ్మల సేవా తత్పరత పట్ల ఆనందం వ్యక్తపరిచిన వృద్ధులు మహీంద్రారెడ్డిని ఆశీర్వదించారు.

## ఆశావాహులకు సివిల్స్ గ్రూపు పరీక్షల పై అవగాహన సదస్సు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని శ్రీ వేమ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఈనెల 29వ తేదీన సివిల్స్ గ్రూపు పరీక్షలతోపాటు కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు శ్రీ వేమ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీ వేమ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు అవగాహన సదస్సు జరుగుతుందన్నారు.ఈ సదస్సులో తిరుపతి గిండీస్ ఐఏఎస్ అకాడమీ నుండి వస్తున్న గిండీ సురేష్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని తెలియజేశారు. తమ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాలలో చదువుతున్న, చదివిన విద్యార్థులు సివిల్స్ గ్రూప్స్ అవగాహన సదస్సులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి అవగాహన సదస్సులతో విద్యార్థుల్లోప్రభుత్వ ఉద్యోగాలు, వాటి అర్హత పరీక్షలపై అవగాహన పెరిగి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందగలరని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.